5వ నివేదిక అక్టోబర్ 31, 2026

“నాకు సత్యమును చూపుము ”

నికా – క్రొయేషియా

జాగ్రెబ్ వారపు రోజులలో మధ్యాహ్న వేళల్లో,“ప్రిలాజ్ స్కూల్” అని పిలువబడే ఒక చర్చి లైబ్రరీ లో ఒక బల్ల వద్ద నికా, కూర్చుని, ఒక చిన్నారులకు అర్ధంకాని విషయాలు ఓపికగా బోధిస్తూ, హోంవర్క్‌లో సహాయం చేస్తూ ఉంటుంది. మధ్యలో ఆగి, “మనం ప్రార్థన చేద్దామా?” అని మెల్లగా, ఆమె అడుగుతుంది.

ప్రతి వారం పన్నెండు మంది విద్యార్థుల వరకు ఓపికగా సహాయం అందిస్తూ ఉంటుంది. నికా, కేవలం ఒక టీచర్ కంటే ఎక్కువే. ఆమె వారికి ఒక స్థిరమైన తోడు. వారు చెప్పునది విని , ప్రోత్సహిస్తూ, ఆ చిన్న హృదయాలను దేవుని వైపు నడిపించే వ్యక్తి.

ఒకరోజు ఒక విద్యార్థి యొక్క తల్లి అనుకోకుండా ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. అందుచేత పిల్లలు ఆందోళన చెందారు. “ఆమె కోసం ప్రార్థిద్దాం” అని నికా సూచించింది. వారు అలాగే చేశారు. ఆ తర్వాత కొద్ది కాలానికే ఆ తల్లి కోలుకుంది. ఆ కార్యక్రమంలోని ఆప్యాయమైన వాతావరణాన్ని ఎంతో ఆనందించిన మరొక చిన్నారి, ఒకసారి ఇలా అన్నాడు: “నేను పెద్దయ్యాక ఇక్కడే పని చేయాలనుకుంటున్నాను!”

నికాకు ఇలాంటి క్షణాలు ఎంతో అర్థవంతమైనవి. “నాకు ఎంతో తృప్తిగా, యేసుతో ఎంతో సన్నిహితంగా అనిపిస్తుంది,” “పరిశుద్ధాత్మ నన్ను నడిపిస్తున్నాడని నాకు తెలుసు.”అని ఆమె అంటుంది. కానీ కేవలం కొన్ని సంవత్సరాల క్రితం, ఆమె జీవితం చాలా భిన్నంగా ఉండేది. క్రొయేషియా లోని చాలా మందికి లాగే, నికా కూడా ఆ దేశపు సాంప్రదాయ మతవాతావరణం లో పెరిగింది.

అయితే, యుక్తవయస్సుకు వచ్చాక, ఆమె అంతకంటే గొప్పదాని కోసం అన్వేషించడం ప్రారంభించింది. ఆమె ఆధ్యాత్మిక కోరిక ఆమెను విశ్వంతో ఏకత్వం, పునర్జన్మ మరియు కఠినమైన మతపరమైన నియమాలు కలిగిన “న్యూ ఏజ్ బోధనల” వైపు నడిపించింది.

పునర్జన్మ గురించిన ఆలోచనలను అన్వేషించడానికి ఆమె సంక్లిష్టమైన ఆచారాలలో పాల్గొనడానికి భారతదేశానికి కూడా వచ్చింది .ఆమె ఎంతగా ప్రార్థించినను,తన మనసంతా శూన్యంగా అనిపించిందని గుర్తుచేసుకున్నది. “న్యూ ఏజ్ బోధన”లలో మంచి విషయాలను గురించి మాట్లాడారు కానీ, వాటి ప్రకారం వారు జీవించలేదు. వారి బోధలలోని వైరుధ్యం, అస్థిరత ఆమెను ఎక్కువగా ఇబ్బంది పెట్టింది.

ఆధ్యాత్మికంగా అశాంతిని ఎదుర్కొన్న నికా, తాను వెళ్లిన ఉద్దేశము నెరవేరకుండా ఒంటరిగా క్రొయేషియాకు తిరిగి వచ్చింది. ఆ తర్వాత ఒకరోజు ఒక పెద్దవయస్సులోనున్న

ఒక స్త్రీ ని నికా కలిశారు. ఆమె నికాను చర్చికి ఆహ్వానించారు. అక్కడ ఆమెకు ఒక బైబిల్ ఇచ్చారు.

ఆమె బైబిలును చదవడం ప్రారంభించగానే, సబ్బాతును గురించి స్పష్టంగా తెలియచేయుచున్న వాక్యములు ఆమె దృష్టిని ఆకర్షించెను. "మీరు శనివారం చర్చికి ఎందుకు వెళ్ళకూడదు?"అని పాస్టర్ ని అడిగింది. అందుకు ఆయన అది అంత ముఖ్యం కాదు. వారంలో సాధారణమైన ఒక రోజు" అని సమాధానం చెప్పాడు. కానీ నికా బైబిలులో తానూ కనుగొనిన సబ్బాతును గురించి పట్టించుకోకుండా ఉండలేక పోయింది."సబ్బాతు సాధారణమైన ఒక రోజు మాత్రమే కాదు,"అని ఆమె ఆలోచించసాగింది. "దేవా, సత్యమును నాకు చూపించండి" అని ప్రార్ధించడం ప్రారంభించింది.

దాని గురించి,ఆన్‌లైన్‌లో వెతుకుతుండగా, ఒక యు- ట్యూబ్ ఛానెల్ నికాకు కనిపించింది. ఒకప్పుడు తనకు అర్ధం కాని పునర్జన్మ, సృష్టి మరియు బైబిలు గ్రంథం యొక్కవిశ్వసనీయత మొదలగు అంశాలను ప్రస్తావిస్తూ ఒక సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ పాస్టర్ ప్రసంగాలు చేశారు. అవి అర్ధవంతంగా ఉన్నాయి. యు- ట్యూబ్ లో ప్రసంగించిన సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ పాస్టర్ త్వరలో స్థానిక ఎడ్వెంటిస్ట్ చర్చి వద్ద ప్రసంగిస్తాడని నికా, తెలుసుకొనెను. ఆమె ఆ మీటింగులకు హాజరుకావాలని నిర్ణయించుకుంది.

అక్కడ ఆమె వినిన వర్తమానము ఆమె మనస్సులో బలంగా నాటుకుపోయింది. అంతేకాకుండా, చర్చి సభ్యులు ఆమెను ప్రేమతో ఆహ్వానించారు. ముఖ్యంగా చర్చి లైబ్రేరియన్ యైన అయిన మిలేటా,ఎంతో ఆప్యాయంగా నికాను పలకరించి, ఆమెను డిస్కవరీ బైబిల్ కరస్పాండెన్స్ స్కూల్లో చేరాలనుకుంటున్నారా అని అడిగారు.

"నేను బైబిలు పాఠాలు ఇంటి వద్ద చదివి పూర్తి చేస్తాను. మీరు వారానికి ఒకసారి రండి, మనం మాట్లాడుకోవచ్చు" అని నికా బదులిచ్చారు, వారిరువురు కలిసి కొన్నిసార్లు మూడు నాలుగు గంటలపాటు, బైబిలు అధ్యయనాలు కలిసి చదువుకున్నారు. మిలేటా, ఎలెన్ వైట్ గారి ప్రవచన రచనలను నికాకు పరిచయం చేసింది. నికా ఆ పుస్తకాలను ఎంతో ఆసక్తితో చదివింది. తాను వెదకుచున్న సత్యము బైబిలు నందు స్పష్టంగా బయట పడింది. సబ్బాతు సత్యమును గురించి పూర్తి నమ్మకం కలిగినప్పుడు, సబ్బాతును పాటించడం కొరకు నికా, ఒక కష్టతరమైన నిర్ణయం తీసుకొనెను. ఆమె తానూ చేస్తున్న ఉద్యోగాన్ని విడిచిపెట్టి, రాత్రి వేళలలో సెక్యూరిటీ గార్డుగా పని చేయుటకు అంగీకరించింది. ఈ ఉద్యోగం వలన సబ్బాతు ఘడియలలో ఆమెకు ఆటంకం కలుగదు. రాత్రి వేళల షిఫ్టులు ఆమెకు బైబిలు చదవడానికి మరియు ప్రార్ధించడానికి తగినంత సమయాన్ని ఇచ్చాయి. దేనికొరకైతే నికా, వెతికిందో, చివరకు ఆమె దానిని కనుగొన్నానని ఆమెకు తెలుసుకున్నారు. నికా 2023 డిసెంబర్ 16న బాప్తిస్మం పొందింది. ఎందుకంటే చారిత్రకమైన జాగ్రెబ్ 1 చర్చిభవనం 2020లో భూకంపం వలన తీవ్రంగా దెబ్బతినినందున, నికా బాప్తిస్మము మరొక ఎడ్వెంటిస్ట్ చర్చి లో జరిగింది. ఆమె కుటుంబ సభ్యులు హాజరయ్యారు. నాస్తికుడైన

ఆమె సవతి తండ్రి, ఆమెతో "నీవు సరైన స్థలంలో ఉన్నావు " అని చెప్పాడు. కేవలం కొన్ని వారాల తరువాత, అతను మరణించాడు. ఆయన చెప్పిన మాటలు నికా తన హృదయంలో భద్రపర్చుకున్నది.ఆమె తన తల్లి మరియు సోదరులు కోసం ప్రార్థిస్తూనే ఉన్నది .

ఆమె బాప్తిస్మం పొందిన 6 నెలల తర్వాత, ఒక అనుకోని అవకాశం వచ్చింది. కోవి డ్ మహమ్మారి సమయంలో , చర్చి యొక్క ప్రిలాజ్ స్కూల్, స్కూల్ తర్వాత ట్యూటరింగ్

ప్రారంభమైంది, అప్పుడు ఎక్కువమంది టీచర్ల సహాయం అవసరమయ్యింది. మరియుప్రిలాజ్ స్కూల్ లో పనిచేయు అవకాశం నికా కు వచ్చింది. ఆమె సంతోషంగా అంగీకరించింది.

విద్యా మరియు సామాజిక ఒత్తిడిలు ఎదుర్కొనే కుటుంబాలకు మద్దతు నిచ్చుటకు ట్రాన్స్ యూరోపియన్ డివిజన్ మరియు క్రొయేషియన్ కాన్ఫరెన్స్ వారి ద్వారా "ప్రిలాజ్ స్కూల్ ప్రోగ్రామ్" రూపొందించబడింది

ఇప్పుడు, నికా పిల్లలకు హోంవర్క్ చేయుటలో, మరియు అర్థం కానీ విషయాలను బోధించుటలో సహాయం చేస్తుంది. దేవుడే ఆమె జీవితాన్ని మార్చి యున్నాడు.ఆమె

పార్ట్టైమ్గా టాక్సీ కూడా నడుపుతుంది. ఆమె తన కారులో "క్రీస్తు యొద్దకు మెట్లు " మరియు ఆరోగ్య పత్రికల కాపీలను ఉంచుకుంటుంది, సత్యాన్ని అన్వేషించే వారిని దేవుడు చూపించాలని ప్రతిరోజూ ప్రార్థిస్తుంది.

"నాకు సత్యాన్ని చూపించు," అని ఆమె ఒకప్పుడు ప్రార్థించింది.

ఇప్పుడు ఆమె ఆ సత్యాన్ని ఇతరులు దానిని కనుగొనడంలో సహాయం చేస్తుంది.

2020 భూకంపంలో తీవ్రంగా దెబ్బతిన్న తమ చర్చి భవనాన్ని పునర్నిర్మించుకునే వరకు, జాగ్రెబ్ 1 సభ్యులు నేడు తాత్కాలిక ప్రదేశాలలో సమావేశమవుతూ, వేచి ఉన్నప్పటికీ, వారు చేయుచున్న ఈ పరిచర్య కొనసాగుతూనే ఉంది. ప్రిలాజ్ స్కూల్ వంటి సేవా కార్యక్రమాల ద్వారా జీవితాలు మారుతున్నాయి.

మీరు సమర్పించుచున్న 13వ సబ్బాతు కానుకలు జాగ్రెబ్లో కొత్త చర్చి భవనాన్ని నిర్మించుటకు వినియోగించబడును. చర్చిలో ఆరాధన, బైబిల్ అధ్యయనం, పిల్లల కార్యక్రమాలు, మరియు కమ్యూనిటీ ఔట్రీచ్ మరలా కొనసాగించవచ్చు. జాగ్రెబ్లోని సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చి సభ్యులకు మాత్రమే ఆధ్యాత్మిక గృహం కాదు. నాకు సత్యమును చూపించు అని ప్రార్థించే, నికా వంటి అన్వేషకులకు కూడా సత్యమును చూపించు స్థలమైయున్నది.